జాతీయ తెలుగు దినపత్రిక RNI - TGTEL/25/A0348

# సందేశ టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

శనివారం 03-01-2026 | పేజీలు : 4 | వెల రు : 2/- | సంపుటి : 1 సంచిక :217 | ప్రచురణ: తెలంగాణ | ఎడిటర్ : కాసే అమృత



తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికి అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435




# త్వరలో కొత్త బాస్?




- ఫ్యూచర్ సిటీలోనే కమిషనరేట్..
- మూడు జోన్లు, 22 ఠాణాలతో దీని స్వరూపం
- 30 40 ఎకరాల స్థలాన్వేషణలో యంత్రాంగం
- నాలుగు నెలల తర్వాత ఫ్యూచర్‌కు కొత్త పోలీసు బాస్?

హైదరాబాద్

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)ను పునర్ వ్యవస్థీకరించడంతో రాజధానిలో శాంతి భద్రతలను కాపాడటం, పోలీసింగ్ సామర్థ్యాన్ని మరింత మెరుగుపర్చడం, సమర్థమైన పర్యవేక్షణ అనివార్యమైన నేపథ్యంలో గ్రేటర్ పోలీసు విభాగాన్ని కూడా పునర్విభజించారు. ఇందులో భాగంగా ఇప్పటివరకు హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ మూడు కమిషనరేట్లు ఉండగా.. కొత్తగా ఫ్యూచర్ సిటీ పోలీసు కమిషనరేట్‌ను ఏర్పాటు చేశారు. సైబరాబాద్, రాచకొండలోని పలు శాంతి భద్రతలు, ట్రాఫిక్ జోన్లను వేరు చేసి.. ఫ్యూచర్ సిటీ కమిషనరేట్‌కు బదలాయించారు. దీంతో ప్రస్తుతం ఈ కొత్త కమిషనరేట్ పరిధిలో శంషాబాద్, రాజేంద్రనగర్, మహేశ్వరం లా అండ్ ఆర్డర్ జోన్ల పరిధిలోని 22 ఠాణాలు, మాదాపూర్, ఎల్బీనగర్ ట్రాఫిక్ జోన్ల పరిధిలోని నాలుగు పీఎస్‌లతో ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ స్వరూపం ఉంటుంది. ప్రస్తుతం రంగారెడ్డి కలెక్టరేట్‌లో ఫ్యూచర్ సిటీ పోలీసు కమిషనరేట్ - మిగతా3లో



## ఆపరేషన్ సిందూర్‌తో డీఆర్డీవో ఆయుధాల సత్తా ఏంటో అందరికీ తెలిసింది

- డీఆర్డీవో 68వ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న రాజ్‌నాథ్ సింగ్
- ఆపరేషన్ సిందూర్‌లో డీఆర్డీవో ఆయుధ వ్యవస్థలది కీలక పాత్ర అని ప్రశంస
- 'సుదర్శన చక్ర' రూపకల్పన బాధ్యత డీఆర్డీవోదేనని వెల్లడి
- రక్షణ రంగంలో ఆత్మనిర్భర్ భారత్‌ను సంస్థ బలోపేతం చేస్తోందని వ్యాఖ్య
- ప్రైవేట్ రంగ భాగస్వామ్యాన్ని మరింత ప్రోత్సహించాలని సూచన

## బీఆర్ఎస్ మనుగడ కోసమే

# కేసీఆర్ జల వివాదం

- జల వివాదం ద్వారా లబ్ధి పొందాలని కేసీఆర్ ప్రయత్నం: సీఎం రేవంత్‌రెడ్డి
- రాష్ట్రం విడిపోయినప్పుడు కృష్ణా జలాల్లో ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు అని చెప్పారు
- తెలంగాణకు 299 టీఎంసీలు చాలని అంగీకరిస్తూ పదేళ్ల కాలానికి కేసీఆర్ సంతకం చేశారు
- కేసీఆర్ పెట్టిన సంతకం ఏపీకి అడ్వాంటేజ్‌గా మారింది.
- తదుపరి బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ తీర్పు రాకుండా వాయిదా వేయిస్తున్నారు
- నదీపరివాహకం ప్రకారం చూస్తే.. కృష్ణా జలాల్లో తెలంగాణకు 71శాతం రావాలి.



హైదరాబాద్

తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదం సృష్టించి.. తద్వారా లబ్ధి పొందాలని భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. నీటి వాటాలపై చర్చ దృష్ట్యా ప్రజాప్రతినిధులకు అవగాహన కోసం 'నీళ్లు-నిజాలు' అంశంపై ప్రజాభవన్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడారు. "ప్రధానంగా నీళ్ల హక్కుల కోసమే తెలంగాణ ఉద్యమం జరిగింది. కృష్ణా, గోదావరి జలాలను సక్రమంగా వాడుకుంటే ఎంతో అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచి ఉండేది. నీళ్ల కోసం ఉమ్మడి రాష్ట్రంలో పీజేఆర్ స్వంత ప్రభుత్వాన్ని - మిగతా3లో



## క్యాలెండర్లు మారుతున్నాయే తప్ప.. రెండేళ్లలో తిరోగమనం

# వైపు రాష్ట్రం

హైదరాబాద్

తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భారత రాష్ట్ర సమితి నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు. అనంతరం కేటీఆర్ తెలంగాణ ప్రజలకు, భారతదేశ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ 2026 నూతన సంవత్సర సందర్భంగా భావోద్వేగభరిత ప్రసంగం చేశారు. క్యాలెండర్లు మారుతున్నాయే తప్ప, కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎన్నో ఆశలతో ఓటేసిన ప్రజల జీవితాల్లో మాత్రం ఎలాంటి సానుకూల మార్పు రాలేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. - మిగతా3లో

## 'ప్రీ ప్రైమరీ సెంటర్లు' రద్దు చేయాలంటూ అంగన్వాడీల ధర్నా



వికారాబాద్ గ్రామీణం: అంగన్వాడీల్లో 'ప్రీ ప్రైమరీ సెంటర్లు' రద్దు చేయాలంటూ వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ సిబ్బంది ధర్నా చేపట్టారు. శుక్రవారం సీఐటీయూ, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యలయం ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.

## అత్యాధునిక హంగులతో వందే భారత్ స్లీపర్

- తొలి రైలు పరుగులు పెట్టేది ఈ రూట్‌లోనే..!
- గువాహటి-కోల్‌కతా మధ్య తొలి వందే భారత్ స్లీపర్ రైలు
- త్వరలోనే జెండా ఊపి ప్రారంభించనున్న ప్రధాని మోదీ
- మొత్తం 16 కోచ్‌లు.. 823 మంది ప్రయాణించేలా ఏర్పాట్లు
- 3 ఏసీ టికెట్ ధర సుమారు రూ. 2,300గా నిర్ణయం



## రికార్డు స్థాయిలో జీఎస్టీ ఆదాయం...

# డిసెంబరులో భారీ వసూళ్లు




- 2025 డిసెంబరులో రూ.1.74 లక్షల కోట్ల జీఎస్టీ వసూళ్లు
- 2024 డిసెంబరుతో పోలిస్తే 6.1 శాతం వృద్ధి నమోదు
- పన్ను రేట్ల తగ్గింపు ఉన్నప్పటికీ పెరిగిన వసూళ్లు
- ఫిబ్రవరి 1 నుంచి పొగాకు ఉత్పత్తులపై కొత్త పన్నుల విధానం

## రూ.27 వేల కోట్లు ఖర్చు చేసినా ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదు

ఏపీ చేపట్టిన రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్టు, ఇతరపథకాలపై ఉత్తమ్ వివరణ

హైదరాబాద్

పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయాలంటే రూ.80 వేల కోట్లు అవసరమని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టుపై రూ.27 వేల కోట్లు ఖర్చు చేసినట్లు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం చెప్పిందన్నారు. నీటి వాటాలపై అసెంబ్లీలో శుక్రవారం చర్చ జరగనున్న దృష్ట్యా 'నీళ్లు-నిజాలు' అంశంపై ప్రజాప్రతినిధులకు అవగాహన కోసం మంత్రి ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, పలువురు మంత్రులు పాల్గొన్నారు. ఏపీ చేపట్టిన రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్టు, ఇతరపథకాలపై - మిగతా3లో



జాతీయ తెలుగు దినపత్రిక
RNI - TOTEL/25/A0548
సందేశ టైమ్స్
నిజం దాగదు – వార్త ఆగదు
03-01-2026

# పి. ఆర్. టి.యు. ఎస్.వట్పల్లి మండల శాఖ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 2జనవరి సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండలం లో



పీ.ఆర్.టి.యూ టి.ఎస్ వట్పల్లి మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను మండల విద్యాధికారి రంజిత్ కుమార్ ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ “ఉపాధ్యాయ సంఘాలు విద్యా వ్యవస్థ అభివృద్ధికి కీలకమైనవి. పీ.ఆర్.టి.యూ టి.ఎస్ వంటి సంఘాలు ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణతో పాటు విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేయడం అభినందనీయం” అని అన్నారు. మండల శాఖ అధ్యక్షులు శ్రీ దిగంబర్ “ఉపాధ్యాయుల ఐక్యతతోనే విద్యా రంగంలో సానుకూల మార్పులు సాధ్యమవుతాయి” అని పేర్కొనగా, మండల ప్రధాన కార్యదర్శి టీ. నర్సింలు “ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది” అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ శ్రీ స్టీవెన్ , శ్రీ శ్రీనివాస్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ సిద్ధేశ్వర్ , రాష్ట్ర అసోసియేట్ శ్రీ మురళీధర్ , మండల బాధ్యులు శివ , నాగయ్య , శ్రీ సంగ్రామ్ , శ్రీ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొనగా, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాల సందర్భంగా జెడ్పీహెచ్ఎస్ మార్వెల్లీలో అవగాహన కార్యక్రమం

సందేశం టైమ్స్ :సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 2జనవరి సంగారెడ్డి జిల్లా



వట్పల్లి మండల్ మర్వెల్లి గ్రామం లో ఈ రోజు జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో వాహన తనిఖీ అధికారులు పి. గౌతమ్ రాజ్, టి. వెంకటేశం, శ్రీ మోహన్‌లు జెడ్పీహెచ్ఎస్ మార్వెల్లీ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, “డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలి” అని సూచించారు. ట్రాఫిక్ నియమాలు, హెల్మెట్ వినియోగం, సీట్‌బెల్ట్ ప్రాముఖ్యత ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. సాయిలీల , ఉపాధ్యాయులు జె. సరస్వతి, కె.ఎల్. శ్రీనివాస్ రావు, టి. విజయరావు, శ్రీదేవి, చంద్రశేఖర్, రమాలక్ష్మి , పి. లింగం, లవకుశం, సి ఆర్ పి సంగమేశ్వర్, మరియు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మరవెల్లి హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఉపసర్పంచ్ వెండికోల్ బుమయ్య





సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 2జనవరి

సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల పరిధిలోని మరవెల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని శుక్రవారం గ్రామ ఉపసర్పంచ్ వెండికోల్ బుమయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల సమక్షంలో భోజనాన్ని స్వయంగా రుచి చూసిన ఆయన, “ఇప్పటివరకు భోజనం సాధారణంగా ఉంది. ఇకపై మరింత నాణ్యతతో, రుచికరంగా, పరిశుభ్రంగా వండాలి” అని సూచించారు. అలాగే తాజా కూరగాయలను వినియోగించి విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారం అందించాలని వంట సిబ్బందికి సూచించడంతో పాటు, పాఠశాల ప్రాంగణాన్ని చెత్త లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు డి. సాయిలీల గారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు, ఆత్మ కమిటీ డైరెక్టర్ సాయిబాబా, మాజీ ఉపసర్పంచ్ బస్వరాజు, వార్డు మెంబర్ రాజు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రామచలం గుట్టపై ఘనంగా లక్షదీపారాధన



సందేశం టైమ్స్: సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 2 జనవరి

మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండలం వేల్పుగొండ గ్రామంలోని రామచలం గుట్టపై వెలసిన దివ్యక్షేత్రమైన శ్రీ సీతారాముల క్షేత్రంలో శుక్రవారం లక్షదీపారాధన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం జనవరి లో ఈ ఉత్సవాలు జరుగుతాయని, శ్రీ ఆత్మనంద ఆశ్రమ పీఠాధిపతి రాజయోగి వెంకటస్వామి దివ్య ఆశీస్సులతో కార్యక్రమాలు సాగుతున్నాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా రామలింగేశ్వరునికి పంచామృతాలతో రుద్రాభిషేకం, ఉదయం గణపతి పూజ, గోపూజ, గురు పూజ, స్వస్తివచనం, అగ్ని ప్రతిష‘, శ్రీరామ మూలమంత్ర హవనం, మణ్యు సూక్త యాగం, హారతి నిర్వహించారు. రాత్రి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని లక్షదీపారాధనలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదం తీసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, భజన సంకీర్తనలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

“భక్తుల కోర్కెలు తీరుస్తూ శ్రీ ఆత్మనంద ఆశ్రమం ఆధ్వర్యంలో ఈ క్షేత్రం ఆధ్యాత్మిక వెలుగులు విరజిమ్ముతోంది” అని నిర్వాహకులు పేర్కొన్నారు.

# సిసి రోడ్ల కోసం ఎదురుచూపులు




సందేశం టైమ్స్ ఎ సూర్యాపేట జిల్లా ప్రతినిధి :

సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం పరిధిలోని పాలవరం ఎస్సీ కాలనీ నుంచి స్మశాన వాటిక వరకు దహన సంస్కారాలకు వెళ్లే ప్రధాన మార్గం అధ్వాన్న స్థితిలో ఉంది. రహదారి మధ్యలో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ఉండటంతో పాటు, రెండు వైపులా కంప చెట్లు విపరీతంగా పెరిగిపోయాయి. దీంతో పాములు, తేళ్లు సహా అనేక విష పురుగులు సంచరిస్తుండటంతో కాలనీవాసులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.ఈ మార్గం ద్వారా దహన సంస్కారాలకు వెళ్లే సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అలాగే పిల్లలు పాఠశాలలకు వెళ్లాలన్నా, పెద్దలు పనులకు వెళ్లాలన్నా ప్రాణభయంతో వెళ్లాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో పరిస్థితి మరింత దయనీయంగా మారుతోందని తెలిపారు.ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకుని సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులు వెంటనే స్పందించి ఈ మార్గంలో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని పాలవరం ఎస్సీ కాలనీ ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

# వాయిలసింగవరం సర్పంచ్ నందిగామ శ్రీనివాసులకు ఘన సన్మానం



సందేశం టైమ్స్ ఎ అనంతగిరి మండలం :

అనంతగిరి మండల పరిధిలోని వాయిలసింగవరం గ్రామ పంచాయితీ ఎన్నికలలో గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఘన విజయం సాధించిన నందిగామ శ్రీనివాసులు సర్పంచ్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనకు ఘన సన్మానం నిర్వహించారు.

ఈ సందర్భంగా అనంతగిరి మండల %జూవీ% పార్టీ కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ గారు సర్పంచ్ నందిగామ శ్రీనివాసులను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. యువకుడు, విద్యావంతుడు అయిన నందిగామ శ్రీనివాసులు గారి నాయకత్వంలో వాయిలసింగవరం గ్రామం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధిస్తుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.ఈ సన్మాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లు సుబ్బారావు, మేళ్లచెర్వు చిన బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి అనుగ్రహం అందరిపై ఉండాలి - బాలగాని రేఖా గౌడ్

## రేఖా గౌడ్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్నప్రసాదం

గజ్వేల్ జనవరి 2 సందేశం టైమ్స్ :



సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ లో శుక్రవారం అయ్యప్ప స్వామి చిన్న పడిపూజ కార్యక్రమం ఏర్పాటు చేసిన గౌడ జన హక్కుల పోరాట సమితి మొకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ మహిళా ప్రెసిడెంట్ బాలగొని రేఖా గౌడ్,ఈ కార్యక్రమంలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించిన భరత్ గౌడ్ స్వామి,పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని భక్తి శ్రద్దలతో అయ్యప్ప స్వామి పాటలు భజనలతో కీర్తనలు పాడుతూ అత్యంత వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం అయ్యప్ప స్వాములకు మహా అన్న ప్రసాదం అందజేసిన బాలగోని రేఖా గౌడ్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి కరుణ అందరిపై ఉండాలని కోరుకుంటూ, హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మాలధారణ శ్రేష్టమని అన్నారు ఈ కార్యక్రమంలో రేఖా గౌడ్ కుటుంబ సభ్యులు,అయ్యప్ప స్వాములు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# జగదీశ్వర్ గౌడ్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ..

శేరిలింగంపల్లి,జనవరి 02: సందేశం టైమ్స్ :



నూతన సంవత్సర సందర్బంగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ను మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు తాండ్ర రాంచందర్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారు శ్రీనివాస్ ముధిరాజ్, మన్నె విజయ్ ముధిరాజ్, జి.వి.రెడ్డి తధితరులు కలిసి శాలువాలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# అరికేపూడి గాంధీ హయం లో ఆటకెక్కిన శిలాపలకాలు..

- జవహర్ కాలనీ లో 25 లక్షల నిధులతో నిర్మించిన శిలాపలకం శిథిలావస్థలో ఉంది..
- కాలనీ వాసుల డబ్బు తో టెంట్,మైకు,పూల దండలు,షాల్వాలు,కొబ్బరికాయలతో ఘనంగా ఏర్పాటు చేసిన శిలాపలక
- 25 నెలలు పూర్తి కావస్తున్నా 25 ఇటుకలు కూడా పెట్టని దుస్థితి..
- అరికేపూడి కి అధికార వ్యామోహం తప్ప...ప్రజా సమస్యల పరిష్కరం మీద దృష్టి లేదు...
- ఎమ్మెల్యే ఎన్నికలు అప్పుడు శిలాపలకాలు పెట్టారు మళ్ళీ జీహెచ్ఎంసీ ఎన్నికల దృష్ట్యా మళ్ళీ ఇప్పుడు శిలపలకలు పెడుతున్నారు..
- పనులు కానీ శిలాపలకాల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్న వైనం...
- మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి

శేరిలింగంపల్లి, జనవరి 02: సందేశం టైమ్స్ :



చందానగర్ డివిజన్ జవహర్ కాలనీ లో పార్క్ ప్రహరీ గోడ నిర్మాణానికి 25 లక్షల నిధుల పేరిట 25 నెలల క్రితం అంగరంగ వైభవంగా ఎమ్మెల్యే తో పాటు పెద్ద పెద్ద నాయకులు హాజరై కాలనీ వాసులచే టెంట్,మైకు,పూల దండలు,షాల్వాలు,కొబ్బరి కాయలతో శిలపలకాం ఏర్పాటు చేయటం జరిగినది.25 నెలలు గడుస్తున్నా చెప్పులు అరిగెల కాలనీ వాసులు ఎమ్మెల్యే చుట్టూ తిరిగిన పనులు ప్రారంభం కాలేదు.మళ్ళీ ప్రజలను మభ్యపెట్టడానికి మళ్ళీ కొత్త శిలాపలకలు పెడుతున్నారు.ఇలాంటి కోట్లాది రూపాయల పనులు కానీ శిలాపలకలు శిథిలావస్థలో ఉన్నాయి. ప్రజల ఓట్ల కోసం పనులు కానీ శిలాపలకల గురించి ప్రజలు ఆలోచించి వాస్తవాలు గ్రహించాలని కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో సలీం, చందర్ రావు, గౌస్, ప్రమోద్, అనంత రెడ్డి,సునీత,శభనా తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు న్యాయం చేయాలి:

మల్కాజ్గిరి జనవరి 2 సందేశం టైమ్స్ :



బ్రిడ్జి ప్రాజెక్టు వల్ల ప్రభావితమయ్యే బాధితులకు న్యాయం చేయాలని మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి రేవంత్ రెడ్డిని కోరారు. శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఆయన ఆర్కే పురం బ్రిడ్జ్ నిర్మాణం వల్ల ఇల్లు కోల్పోయిన బాధితులకు న్యాయం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు.

# బీఆర్ఎస్ మనుగడ కోసమే కేసీఆర్ జల వివాదం

-మొదటిపేజీ తరువాయి

నిలదీశారు. గతంలో నీళ్ల విషయంలో ఎన్నో పొరపాట్లు జరిగాయి. ఆ పొరపాట్లను సరిదిద్దుకుంటూ ముందుకు వెళు తున్నాం. ఉమ్మడి ఏపీకి కృష్ణా జలాల్లో 811 టీఎంసీలు కేటాయించారు. రాష్ట్రం విడిపోయినప్పుడు కృష్ణా జలాల్లో ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు అని చెప్పారు. తెలంగాణకు 299 టీఎంసీలు చాలని అంగీకరిస్తూ పదేళ్ల కాలానికి కేసీఆర్ సంతకం చేశారు. కేసీఆర్ పెట్టిన సంతకం ఏపీకి అడ్వాంటేజ్‌గా మారింది. అప్పుడు ఏపీకి 66శాతం, తెలంగాణకు 34 శాతం జలాలకు ఆయన అంగీకరించారు. తదుపరి బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు రాకుండా వాయిదా వేయిస్తున్నారు. నదీపరివాహకం ప్రకారం చూస్తే.. కృష్ణా జలాల్లో తెలంగాణకు 71శాతం రావాలి. నదీ పరివాహకం ప్రకారం జలాలు కావాలని వాదించాల్సి ఉండగా.. కేసీఆర్ అలా అడగలేదు. కృష్ణాలో 299 టీఎంసీలకు కేసీఆర్ అంగీకరించారని ఇవాళ కేఆర్ఎంబీ అంటోంది.

**బీఆర్ఎస్ మనుగడ కష్టమని కేసీఆర్ గుర్తించారు..**

అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో, ఆ తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పరాజయం పాలైంది. ఎన్నికల్లో వరుస ఓటములతో భారత రాష్ట్ర సమితి మనుగడ కష్టమవుతోందని కేసీఆర్ గుర్తించారు. మళ్లీ జలవివాదం రేపి, ఇరు రాష్ట్రాల మధ్య వైషమ్యాల సృష్టించి తన పార్టీని బ్రతికించుకోవాలని ప్రయత్నిస్తున్నారు. దాంట్లో భాగంగా ఒక అబద్ధాల సంఘాన్ని ఏర్పాటుచేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వంపై లేనిపోని అపోహలు సృష్టించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. పార్టీని బతికించుకునేందుకు మళ్లీ నీళ్ల సెంటి మెంట్‌ను వాడుకుంటున్నారు. చంద్రబాబు పేరు చెప్పి తెలంగాణలో మళ్లీ పార్టీని బతికించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు" అని సీఎం విమర్శించారు.

**పాలమూరు-రంగారెడ్డి డీపీఆర్ ఏడేళ్ల వరకు సమర్పించలేదు..**

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు కేసీఆర్ ఏడేళ్ల వరకు డీపీఆర్ సమర్పించలేదు. డీపీఆర్ రూపొందించకుండానే రూ.27వేల కోట్లు ఖర్చు చేశారు. డీపీఆర్ రూపొందించలేదు కాబట్టి.. పర్యావరణ అనుమతులు కూడా రాలేదు. అనుమతులు లేని ప్రాజెక్టులు నిర్మిస్తున్నారని పాలమూరు రంగారెడ్డిపై కేసులు వేశారు. సుప్రీంకోర్టులో కేసులు వేయడంతో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు సాగునీటి ప్రాజెక్టు కాదని అఫిడవిట్ వేశారు. తాగునీటి కోసం 7.15 టీఎంసీల సామర్థ్యంతో ప్రాజెక్టు నిర్మిస్తున్నామని కోర్టుకు చెప్పారు. కమీషన్ల కోసం పంపులు, లిఫ్టుల కంపెనీలకు రూ.27వేల కోట్లు చెల్లింపులు చేశారు. ఎత్తిపోతల ప్రాజెక్టుల ద్వారా అయితేనే కమీషన్లు భారీగా వస్తాయని కేసీఆర్ కుట్ర చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జూరాల నుంచి నీటిని తీసుకునేలా రూపొందించారు. జూరాల నుంచి అయితేనే లిఫ్టులు ఎక్కువ పెట్టలేమని భావించిన కేసీఆర్ దాన్ని శ్రీశైలానికి మార్చారు. తల దగ్గర నుంచి నీరు తీసుకునేది వదిలేసి తోక దగ్గర నీళ్లు తీసుకునేలా డిజైన్ చేశారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి 0.25 టీఎంసీలు మాత్రమే తీసుకునే దుస్థితి ఏర్పడింది. ఏపీ ప్రభుత్వం మాత్రం రోజుకు 13 టీఎంసీలు తరలించేలా ప్రాజెక్టులు పూర్తి చేసుకున్నది. ఏపీలో పనిచేసిన ఆదిత్యనాథ్ దాస్‌ను సలహాదారుగా నియమించుకున్నారని ఆరోపిస్తున్నారు. ఆయనకు తెలంగాణలోని ఇరిగేషన్ ప్రాజెక్టులపై పూర్తి అవగాహన ఉన్నది. కేసీఆర్‌కు ఆహ్వానంపలుకుతున్నా.. శాసనసభలో చర్చ చేద్దాం రండి. సభలో మంచి సంప్రదాయాన్ని నెలకొల్పుదాం" అని సీఎం అన్నారు.

# క్యాలెండర్లు మారుతున్నాయే తప్ప..

# రెండేళ్లలో తిరోగమనం వైపు రాష్ట్రం

-మొదటిపేజీ తరువాయి

గత రెండు సంవత్సరాలుగా రాష్ట్రం అభివృద్ధి వైపు కాదు, తిరోగమనం వైపు ప్రయాణిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఉన్న పరిస్థితులు, కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టకముందు ఉన్న దుస్థితి మళ్లీ రాష్ట్రానికి తిరిగి వస్తోందని కేటీఆర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా నేడు పండుగ వాతావరణంలో ఉన్నప్పటికీ, రాష్ట్రవ్యాప్తంగా రైతులు యూరియా కోసం అవస్థలు పడుతున్నారని, చలి కాలంలో కూడా గంటల తరబడి, దినాల తరబడి లైన్లలో నిలబడాల్సిన దయనీయ పరిస్థితి కాంగ్రెస్ పాలనలో మళ్లీ వచ్చిందని విమర్శించారు.

**ఆ ప్రగతి సంతకాన్ని ఎవరూ తుడిచిపెట్టలేరు..**

ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమాన్ని గుర్తు చేస్తూ, కేంద్రంతోనూ సమైక్యవాదులతోనూ 14 ఏళ్లు కేసీఆర్ నాయకత్వంలో సాగిన పోరాటాన్ని కేటీఆర్ స్మరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 10 ఏళ్ల పాటు కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం చరిత్రలో చెరగని ముద్రగా నిలిచిందని, ఆ ప్రగతి సంతకాన్ని ఎవరూ తుడిచిపెట్టలేరని స్పష్టం చేశారు. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వ దుష్పరిపాలనకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పోరాట స్ఫూర్తితో ముందుకు సాగుతున్నారని కేటీఆర్ కొనియాడారు.

జెండాను చేతబట్టి నడిపించే నాయకుల కంటే, ఆ జెండాను భూమిలో నిటారుగా పాతి "ఇది నా జెండా"అని గర్వంగా చెప్పే కార్యకర్తలే పార్టీకి అసలైన బలమని కేటీఆర్ పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల నుంచి రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ప్రతి పోరాటం వరకు లగచర్లలో గిరిజనులపై జరిగిన దాడులకు వ్యతిరేకంగా, రుణమాఫీ పేరుతో రైతులను మోసం



చేసిన తీరుకు వ్యతిరేకంగా, రైతుబంధును రెండు సార్లు ఎగ్గొట్టిన అన్యాయంపై, 'ఆరు గ్యారంటీలు 420 హామీలు'పై ప్రజా తిరుగుబాటుకు నాయకత్వం వహించిన కార్యకర్తలను కేటీఆర్ అభినందించారు. మూసీ నది పరివాహక ప్రాంతాల్లో జరుగుతున్న దాష్టీకానికి వ్యతిరేకంగా గళమెత్తిన సోదరులను, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో భూముల ఆక్రమణకు నిరసనగా నిలిచిన విద్యార్థులను, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి అన్యాయానికి ఎదురు నిలుస్తున్న తెలంగాణ తమ్ముళ్లను, ఆడబిడ్డలను ఆయన ప్రత్యేకంగా స్మరించారు.

**తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ స్థానం మాత్రం శాశ్వతం..**

2026వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న ఈ శుభసందర్భంలో ఒకటే విషయం గుర్తుంచుకోవాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. గెలుపులు, ఓటములు శాశ్వతం కావని, అవి తాత్కాలికమని, అప్పుడప్పుడు ఎదురుదెబ్బలు తగులుతాయని, కానీ తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ స్థానం, గులాబీ జెండా స్థానం మాత్రం శాశ్వతమని స్పష్టం చేశారు.

ఇతర పార్టీలకు తెలంగాణ రాజకీయాలు ఒక ఆటలా ఉంటే, తెలంగాణ సాధించిన బీఆర్ఎస్‌కు రాజకీయాలు ప్రజల సంక్షేమానికి సంబంధించిన ధర్మమని, ఒక విధి అని కేటీఆర్ తెలిపారు. గెలుపు-ఓటములతో సంబంధం లేకుండా పార్టీ ప్రయాణం నిరంతరం కొనసాగాలని అన్నారు.

ఈ ఏడాది ఒక వైపు పోరాటాన్ని కొనసాగిస్తూనే, మరో వైపు పటిష్టమైన సంస్థాగత నిర్మాణం కూడా అవసరమని కేటీఆర్ స్పష్టం చేశారు. పోరాటం, నిర్మాణం రెండింటినీ ఆధారంగా చేసుకుని ముందుకు సాగాలని, ధర్మం, న్యాయం, నిజాయితీ తమవైపే ఉన్నాయని, అందుకే విజయం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్రం, రాష్ట్రం కలిసి రెండు పార్టీలు ఒకటై బీఆర్ఎస్‌పై దాడి చేస్తున్న పరిస్థితి కనిపిస్తున్నప్పటికీ, ప్రజల ఆశీర్వాదం, దైవ ఆశీర్వాదం ఉన్నంతకాలం ఎవరూ ఏమీ చేయలేరని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు జరిగినా బీఆర్ఎస్‌ను అణచివేయడం ఎవరికీ సాధ్యం కాదన్నారు. చివరగా 2028లో తిరిగి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చూడటమే బీఆర్ఎస్ లక్ష్యమని, అదే తమ ధ్యేయమని స్పష్టం చేస్తూ, చిన్నచిన్న ఎదురుదెబ్బలను పెద్దగా పట్టించుకోకుండా జాగ్రత్తగా ముందుకు సాగాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# తేలని పంచాయితీ

**హైదరాబాద్ :** గ్రేటర్ రూపు మారింది. ఔటర్ వరకు విస్తరించింది. 20 మున్సిపాలిటీలు..ఏడు కార్పొరేషన్ల విలీనంతో?మహానగర విస్తీర్ణం పెద్దగా అయిపోయింది. దేశంలోనే అతిపెద్ద మున్సిపల్ కార్పొరేషన్‌గా మారిపోతుంది. అయితే విలీనం తర్వాత గ్రేటర్‌ను మూడు ముక్కలు చేస్తారన్న టాక్ నడిచింది. కానీ గతంలో 150 వార్డులు ఉంటే..ఇప్పుడు 3 వందల వార్డులకు పెంచి ఆ చర్చను వెనక్కి నెట్టింది సర్కార్.డీలిమిటేషన్‌పై పొలిటికల్ పార్టీలు కస్సుబుస్సుమంటుండగానే..జోనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు అంటూ పోస్టింగ్‌లు ఇచ్చేసింది. అధికారులు కూడా ఎవరికి వారు పైరవీలు, లాబీయింగ్‌లు చేసి కోరుకున్న చోట పోస్టింగ్ తెచ్చుకున్నారు. అయినా విషయంలో ప్రభుత్వ వైఖరి ఏంటో స్పష్టత రావడం లేదు. గ్రేటర్ మొత్తాన్ని ఒకే మున్సిపల్ కార్పొరేషన్ కింద ఉంచుతారా లేక వంద వార్డులకు ఒక కార్పొరేషన్ కింద మూడు ముక్కలు చేస్తారా అన్నది ఇప్పటికీ డౌట్‌గానే ఉంది. విలీనం, విభజనపై గందరగోళం నడుస్తూ ఉండగానే..పోస్టింగులు, ఆఫీసులు..అంటూ అన్నీ చక్కబెట్టే ప్రయత్నం చేస్తోంది రేవంత్ సర్కార్. విలీనం, వార్డుల విభజన లెక్కేంటనేదానిపై విపక్ష పార్టీలకు క్లారిటీ వచ్చేలోపే సర్కార్ డెసిషన్స్ షాకింగ్ మారాయి. కలెక్టర్లు, వివిధ శాఖలకు బాస్‌లుగా పనిచేసిన అధికారులను కమిషనర్ కింద పోస్టింగ్ వేశారు. కొంతమందిని పూర్తిగా డిప్యూటీ కమిషనర్ పోస్ట్ నుంచి తొలగించి జాయింట్ కమిషనర్లుగా నియమించి చర్చకు దారితీశారు బల్దియా బాస్.ఈ పోస్టింగ్‌లల్లో అవినీతి ఆరోపణలు వస్తున్నాయ్. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారి విషయంలో కఠిన చర్యలు తీసుకోకపోగా..అదే హోదాలో కంటిన్యూ చేయడం విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఇలా సర్కిల్స్, వార్డులు, జోనల్స్..అధికారుల పరిధిలు ఎన్నో సమస్యలున్నా..సర్కార్ మాత్రం స్పీడ్‌గా డెసిషన్స్ తీసుకోవడం వెనక ప్లానేంటన్నది హాట్ టాపిక్ అవుతోంది. గ్రేటర్‌లో



విలీనం, విభజన విషయంలో ఇప్పటికీ చాలా సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని..అవేమి పట్టించుకోకుండా సర్కార్ ముందుకెళ్తుందని విపక్షాలు గగ్గోలు పెడుతున్నాయి. అయినా ఐ డోంట్ కేర్ అంటున్నారు సీఎం రేవంత్. అయితేవిషయంలో రేవంత్ దూకుడు నిర్ణయాల వెనక పెద్ద స్కెచ్చే ఉందంటున్నారు.ఫిబ్రవరిలో పాలక వర్గం గడువు ముగుస్తుంది. దీంతో జనవరి చివరిలో ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చి షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు పెట్టి గ్రేటర్‌లో పాగా వేయాలని రేవంత్ ప్లాన్ అంటున్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కంటే ముందు. ఎలక్షన్స్ పెట్టి తీరాలని భావిస్తున్నారట. జనవరి చివరిలో ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వాలంటే అంతా లోపే మొత్తం సెట్ చేయాలని డిసైడ్ అయ్యారట.అందుకే విపక్షాలు ఎన్ని అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నా..లాస్ట్‌కు కొందరు కోర్టుకు వెళ్లినా అన్ని అడ్డంకులను దాటి వార్డుల విభజన..సర్కిల్స్, జోన్ల వారీగా అధికారులకు పోస్టింగ్ వంటి కీలక డెసిషన్స్ తీసుకున్నారని అంటున్నారు. అయితే మున్సిపల్ ఎన్నికలకు ప్రధాన అడ్డంకిగా మారిన బీసీ రిజర్వేషన్ల విషయంలో కూడా ఓ క్లారిటీకి వచ్చారట. బీసీ కోటా అంశం కోర్టులో ఉండటంతో చట్ట ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వడం సాధ్యం కాదు కాబట్టి..పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలకు వెళ్లాలనుకుంటున్నారట.జనవరి మధ్యలో సంక్రాంతి పండగ ముగిసిన వెంటనే మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ రిలీజ్ అయ్యే అవకాశం ఉందంటున్నారు. ఫిబ్రవరిలో మూడు విడతల్లో పోలింగ్ పెట్టేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారట. మార్చిలో విద్యార్థులకు ఎగ్జామ్స్ ఉండటంతో, ఫిబ్రవరి నెలాఖరుకల్లా ఎన్నికల ప్రక్రియను క్లోజ్ చేయాలని భావిస్తున్నారట. గ్రేటర్‌పై రేవంత్ వ్యూహం ఎంతవరకు వర్కౌట్ అవుతుందో చూడాలి మరి.

## త్వరలో కొత్త బాస్?

-మొదటిపేజీ తరువాయి

కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. తాత్కాలిక కాలం పాటు ఇక్కడి నుంచే కమిషనరేట్ కార్యకలాపాలు సాగించనుంది. త్వరలోనే ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) పరిధిలో కమిషనరేట్‌కు స్థలం కేటాయించనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఇప్పటికే 30 40 ఎకరాల స్థలం కోసం అధికారులు అన్వేషిస్తున్నారు.

**కొత్త కమిషనరేట్ ఎందుకంటే?**

ఔటర్ రింగ్ రోడ్ వరకూ జీహెచ్ఎంసీ విస్తరణ తర్వాత గ్రేటర్ పరిధి పెరిగిపోయింది. దీనికి తోడు ప్రభుత్వం హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ తరహాలో నాలుగో నగరం అవసరమని భావించింది. ఈ నేపథ్యంలో శ్రీశైలం జాతీయ రహదారి, నాగార్జున సాగర్ రాష్ట్ర రహదారి మధ్యలో ముచ్చర్ల ప్రాంతంలో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించాలని నిర్ణయించింది. ఇటీవల నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్‌లో ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులకు పలు బహుళ జాతి సంస్థలతో ఒప్పందం చేసుకుంది. దీంతో అంతర్జాతీయ పెట్టుబడులు, కంపెనీలకు శాంతిభద్రతలు, పెట్టుబడులకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దీంతో కొత్తగా ఫ్యూచర్ సిటీ పరిధి వరకు పోలీసు కమిషనరేట్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలోనే సైబరాబాద్, రాచకొండలోని పలు ప్రాంతాలను వేరు చేసి కొత్తగా ఫ్యూచర్ సిటీ కమిషనరేట్‌ను ఏర్పాటు చేశారు.

**34 నెలల్లో కొత్త సీపీ..**

ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ పోలీసు కమిషనరేట్‌కు తొలి కమిషనర్‌గా జి.స్యుదీర్‌బాబును నియమించింది. ఇప్పటివరకు రాచకొండ కమిషనర్‌గా ఉన్న ఈయన ప్రభుత్వ పెద్దలకు అత్యంత సన్నిహితుడిగా పేరుంది. దీంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన భారత్ ఫ్యూచర్ సిటీకి పోలీసు బాస్‌గా నియమించారనే ప్రచారం జరుగుతోంది. మరో 34 నెలల్లో సుధీర్ బాబు పదవీకాలం ముగియనుంది. దీంతో ఫ్యూచర్ సిటీకి కొత్త పోలీసు బాస్ నియామకం అనివార్యం. ఒకవేళ రిటైర్మెంట్ తర్వాత కూడా స్యుదీర్ బాబునే కమిషనర్‌గా కొనసాగిస్తే.. పదవీ విరమణ తర్వాత కూడా పోలీసు కమిషనర్‌గా కొనసాగిన తొలి కమిషనర్‌గా సుధీర్ బాబు రికార్డ్ సృష్టించినట్లవుతుందనే ప్రచారం జరుగుతోంది.

**ఠాణాలివీ**

జోన్లు (3): శంషాబాద్, రాజేంద్రనగర్, మహేశ్వరం

డివిజన్లు (6): శంషాబాద్, షాద్‌నగర్, చేవెళ్ల, నార్సింగి, ఇబ్రహీంపట్నం, మహేశ్వరం

ఠాణాలు (22): కొత్తూరు, నందిగామ, ఆమన్‌గల్, తలకొండపల్లి, కడ్తాల్, శంషాబాద్/పెద్దషాపూర్, షాద్‌నగర్ టౌన్, కేశంపేట, కొందుర్గ్, చౌదరిగూడెం, మొయినాబాద్, చేవెళ్ల, షాబాద్, మోకిల, శంకర్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం, హైదరాబాద్ గ్రీన్ ఫార్మా సిటీ, కందుకూరు, మహేశ్వరం, మాడ్గుల

**త్వరలోనే కొత్త ట్రాఫిక్ ఠాణాలు..**

ప్రస్తుతానికి మాదాపూర్ ట్రాఫిక్ జోన్ నుంచి షాద్‌నగర్, చేవెళ్ల పీఎస్‌లను, ఎల్బీనగర్ ట్రాఫిక్ జోన్ నుంచి ఇబ్రహీంపట్నం, మహేశ్వరం పీఎస్‌లను వేరు చేసి మొత్తం నాలుగు ఠాణాలతో ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ ట్రాఫిక్ విభాగాన్ని ఏర్పాటు చేశారు. అయితే త్వరలోనే కందుకూరు, కడ్తాల్, మాడ్గుల, ఆమన్‌గల్ వంటి పలు ట్రాఫిక్ పీఎస్‌లను కూడా ఏర్పాటు చేయనున్నారు.

## బీఆర్ఎస్ మనుగడ కోసమే కేసీఆర్ జల వివాదం

-మొదటిపేజీ తరువాయి

నిలదీశారు. గతంలో నీళ్ల విషయంలో ఎన్నో పొరపాట్లు జరిగాయి. ఆ పొరపాట్లను సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్తున్నాం. ఉమ్మడి ఏపీకి కృష్ణా జలాల్లో 811 టీఎంసీలు కేటాయించారు. రాష్ట్రం విడిపోయినప్పుడు కృష్ణా జలాల్లో ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు అని చెప్పారు. తెలంగాణకు 299 టీఎంసీలు చాలని అంగీకరిస్తూ పదేళ్ల కాలానికి కేసీఆర్ సంతకం చేశారు. కేసీఆర్ పెట్టిన సంతకం ఏపీకి అడ్వాంటేజ్‌గా మారింది. అప్పుడు ఏపీకి 66శాతం, తెలంగాణకు 34 శాతం జలాలకు ఆయన అంగీకరించారు. తదుపరి బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు రాకుండా వాయిదా వేయిస్తున్నారు. నదీపరివాహకం ప్రకారం చూస్తే.. కృష్ణా జలాల్లో తెలంగాణకు 71శాతం రావాలి. నదీ పరివాహకం ప్రకారం జలాలు కావాలని వాదించాల్సి ఉండగా.. కేసీఆర్ అలా అడగలేదు. కృష్ణాలో 299 టీఎంసీలకు కేసీఆర్ అంగీకరించారని ఇవాళ కేఆర్ఎంబీ అంటోంది.

**బీఆర్ఎస్ మనుగడ కష్టమని కేసీఆర్ గుర్తించారు..**

అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో, ఆ తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పరాజయం పాలైంది. ఎన్నికల్లో వరుస ఓటములతో భారత రాష్ట్ర సమితి మనుగడ కష్టమవుతోందని కేసీఆర్ గుర్తించారు. మళ్లీ జలవివాదం రేపి, ఇరు రాష్ట్రాల మధ్య వైషమ్యాల సృష్టించి తన పార్టీని బ్రతికించుకోవాలని ప్రయత్నిస్తున్నారు. దాంట్లో భాగంగా ఒక అబద్ధాల సంఘాన్ని ఏర్పాటుచేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వంపై లేనిపోని అపోహలు సృష్టించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. పార్టీని బతికించుకునేందుకు మళ్లీ నీళ్ల సెంటి మెంట్‌ను వాడుకుంటున్నారు. చంద్రబాబు పేరు చెప్పి తెలంగాణలో మళ్లీ పార్టీని బతికించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు" అని సీఎం విమర్శించారు.

**పాలమూరు-రంగారెడ్డి డీపీఆర్ ఏడేళ్ల వరకు సమర్పించలేదు..**

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు కేసీఆర్ ఏడేళ్ల వరకు డీపీఆర్ సమర్పించలేదు. డీపీఆర్ రూపొందించకుండానే రూ.27వేల కోట్లు ఖర్చు చేశారు. డీపీఆర్ రూపొందించలేదు కాబట్టి.. పర్యావరణ అనుమతులు కూడా రాలేదు. అనుమతులు లేని ప్రాజెక్టులు నిర్మిస్తున్నారని పాలమూరు రంగారెడ్డిపై కేసులు వేశారు. సుప్రీంకోర్టులో కేసులు వేయడంతో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు సాగునీటి ప్రాజెక్టు కాదని అఫిడవిట్ వేశారు. తాగునీటి కోసం 7.15 టీఎంసీల సామర్థ్యంతో ప్రాజెక్టు నిర్మిస్తున్నామని కోర్టుకు చెప్పారు. కమీషన్ల కోసం పంపులు, లిఫ్టుల కంపెనీలకు రూ.27వేల కోట్లు చెల్లింపులు చేశారు. ఎత్తిపోతల ప్రాజెక్టుల ద్వారా అయితేనే కమీషన్లు భారీగా వస్తాయని కేసీఆర్ కుట్ర చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జూరాల నుంచి నీటిని తీసుకునేలా రూపొందించారు. జూరాల నుంచి అయితేనే లిఫ్టులు ఎక్కువ పెట్టలేమని భావించిన కేసీఆర్ దాన్ని శ్రీశైలానికి మార్చారు. తల దగ్గర నుంచి నీరు తీసుకునేది వదిలేసి తోక దగ్గర నీళ్లు తీసుకునేలా డిజైన్ చేశారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి 0.25 టీఎంసీలు మాత్రమే తీసుకునే దుస్థితి ఏర్పడింది. ఏపీ ప్రభుత్వం మాత్రం రోజుకు 13 టీఎంసీలు తరలించేలా ప్రాజెక్టులు పూర్తి చేసుకున్నది. ఏపీలో పనిచేసిన ఆదిత్యనాథ్ దాస్‌ను సలహాదారుగా నియమించుకున్నారని ఆరోపిస్తున్నారు. ఆయనకు తెలంగాణలోని ఇరిగేషన్ ప్రాజెక్టులపై పూర్తి అవగాహన ఉన్నది. కేసీఆర్‌కు ఆహ్వానంపలుకుతున్నా.. శాసనసభలో చర్చ చేద్దాం రండి. సభలో మంచి సంప్రదాయాన్ని నెలకొల్పుదాం" అని సీఎం అన్నారు.

## రూ.27 వేల కోట్లు ఖర్చు చేసినా ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదు: ఉత్తమ్

-మొదటిపేజీ తరువాయి



త్తమ్ వివరణ ఇచ్చారు. "పాలమూరు ప్రాజెక్టు కోసం గత ప్రభుత్వం రూ. 27 వేల కోట్లు ఖర్చు చేసినా ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదు. ఇప్పుడు ఆ ప్రాజెక్టు పూర్తి చేయడానికి రూ.80 వేల కోట్లకుపైగా కావాలి. రూ.80వేల కోట్ల ప్రాజెక్టుపై రూ.27వేల కోట్లు ఖర్చు చేస్తే 90 శాతం పూర్తయినట్టా? మేం వచ్చాక రూ.7 వేల కోట్లు ఖర్చు చేశాం. కాంగ్రెస్ ప్రభుత్వం తట్టెడు మట్టి తీయలేదని ప్రతిపక్షం దుష్ప్రచారం చేస్తోంది" అని ఉత్తమ్ మండిపడ్డారు.

# యువత అన్నిరంగాల్లో రాణించాలి - డిసిసి అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి

**- ఘనంగా జర్నలిస్ట్ భాను జన్మదిన వేడుకలు**



**గజ్వేల్ జనవరి 2 సందేశం టైమ్స్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో శుక్రవారం యువ జర్నలిస్ట్ భాను జన్మదినం సందరరేగా డిసిసి అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన భాను ఈ సందరరేగా ఆంక్ష రెడ్డి జర్నలిస్ట్ భాను కు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో రాణించాలని యువ జర్నలిస్ట్ భాను జర్నలిస్ట్ గా విశేష సేవలు అందిస్తున్నారని, ఆ వృత్తిలో కొత్త గా వస్తున్న మార్పులకు అనుగుణంగా పని చేయాలని కోరుతూ, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా జర్నలిస్ట్ లు ఉంటారని వారి కృషి అభినందనీయం అని అన్నారు ఈ కార్యక్రమంలో జకీర్ షరీఫ్, బబ్బూరి నరేష్ గౌడ్,కొండ రెడ్డి,సమీర్, అఫ్రోస్,ఫైజల్ తదితరులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసులకు పూర్తి నష్ట పరిహారం ఇచ్చేంతవరకు మున్సిపల్ లో కలపొద్దు



**గజ్వేల్ జనవరి 2 సందేశం టైమ్స్ :** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్ అండ్ ఆర్ కాలనీల నివాసముంటున్నటు వంటి పల్లె పహాడ్ వేములగట్టు, సింగారం, ఎర్రవల్లి, కిష్టాపూర్ గ్రామాలను మున్సిపల్ లో కలపొద్దని సిపిఐ పార్టీ గజ్వేల్ నియోజకవర్గం కార్యదర్శి శివలింగ కృష? అన్నారు. ప్రాజెక్టు నుండి కాళీ చేపించి సుమారు నాలుగు సంవత్సరాలు కావస్తున్న ఇంతవరకు ఇల్లు రిజిస్ట్రేషన్ కాకపోవడం ప్యాకేజీలు పూర్తిస్థాయిలోపోవడంభూనిర్వాసులకు పూర్తి న్యాయం చేయకముందే మున్సిపల్ లో కలపడంవిడ్డూరంగా ఉంది దీన్ని ఇట్టి విషయంపై భూ నిర్వాసుల నిర?యం తీసుకోకుండా అధికారులు మరియు మున్సిపాలు కమిషనరు ఏకపక్ష నిరయం తీసుకొని వార్డులు విభజించడం సరికాదు గతంలో మల్లన్న సాగరు గ్రామపంచాయతీ మాజీసర్పంచులు అందరూ కలిసితీన్మారం లెటరు రాసి గ్రామపంచాయితీ గా కొనసాగాలని కోర్టులో కేసు కూడా వేశారు కోర్టు నుండి ఎలాంటి తీర్పు రాకముందే మున్సిపల్ లో కలపడం సరైనది కాదు పూర్తి నష్టపరిహారం ఇచ్చారని మున్సిపల్ గా కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు స్వర్గం రాజేష్, రుద్రారం బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు తన్నీరు శ్రీరామ్ జన్మదిన వేడుకలు ..

**పాల్గొన్న ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మరియు టీం సభ్యులు..**

**శేరిలింగంపల్లి , జనవరి 02: సందేశం టైమ్స్ :**



మియాపూర్ డివిజన్ కి చెందిన తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు తన్నీరు శ్రీరామ్ పుట్టినరోజు సందరరేగా ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ ఆధ్వర్యంలో టీం సభ్యులు కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్, మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, ఎం ఆర్ కె చౌదరి, వినోద్ చౌదరి , శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్, రాము తదితరులు తన్నీరు శ్రీరామ్ పుట్టినరోజు సందరరేగా డి ఎస్ ఆర్ కె ప్రసాద్ తో కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ సాంప్రదాయ శాలువాతో శ్రీ రామ్ ను సత్కరించారు.

# సౌండ్ న్యూషన్స్ పై కేసులు నమోదు:

**మల్కాజ్గిరి డిసెంబర్ 2 సందేశం టైమ్స్ :** అనుమతి లేకుండా రాత్రి 10 గంటల తర్వాత న్యూసెన్స్ చేస్తూ అధిక శబ్దాలతో డీజే సౌండ్ నిర్వాకుడు పై క్రిమినల్ క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. నేరేడ్మెట్ జేజే నగర్ కాలనీలో జరిగిన ఘటనపై సౌండ్ సిస్టం అండ్ ట్రాన్స్పోర్ట్ ఆటో ను సీజ్ చేశారు. ఫంక్షన్ హాళ్లలో ఉల్లంఘన జరిగితే నిర్వాహకులు సౌండ్ ఆపరేటర్లు యాజమాన్యంపై కేసులు నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరించారు.



# బీరిశెట్టి గూడెంలో గ్రామ గ్రంథాలయం ప్రారంభం

**- విద్యాభివృద్ధికి బాటలు వేసిన సర్పంచ్ - పిడిసి చైర్మన్**



**దంతాలపల్లి, జనవరి 02 సందేశం టైమ్స్ :** దంతాలపల్లి మండలంలోని బీరిశెట్టి గూడెం గ్రామంలో విద్యార్థులు, యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన గ్రామ గ్రంథాలయాన్ని గ్రామ సర్పంచ్ జెట్టి మహేశ్వరి మరియు పిడిసి చైర్మన్ జెట్టి ఆజాద్ చంద్రశేఖర్ శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి గ్రంథాలయాన్ని జాతికి అంకితం చేసిన అనంతరం వారు పుస్తకాలను పరిశీలించారు.ఈ సందరరేగా పిడిసి చైర్మన్ జెట్టి ఆజాద్ చంద్రశేఖర్ మరియు సర్పంచ్ మహేశ్వరి మాట్లాడుతూ గ్రామంలో జ్ఞాన వెలుగులు నింపాలనే లక్ష్యంతో ఈ గ్రంథాలయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు ప్రస్తుతం వివిధ ప్రభుత్వ ఉద్యోగాలకు పోటీ పడుతున్న యువతకు, విద్యార్థులకు ఈ గ్రంథాలయం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని, ఖరీదైన పుస్తకాలను కొనుగోలు చేయలేని పేద విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చదువు ద్వారానే మనిషికి గుర్తింపు లభిస్తుందని, విద్యావంతులతోనే గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని వారు ఆకాంక్షించారు.భవిష్యత్తులో గ్రంథాలయాన్ని మరింత ఆధునీకరించి, మరిన్ని విద్యా సంబంధిత వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో ఇలాంటి విద్యా కార్యక్రమాలను చేపట్టడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, యువజన సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మాధవరం కృషారావు,కార్పొరేటర్లతో కలిసి క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం



**కూకట్‌పల్లి, జనవరి 02: సందేశం టైమ్స్ :** ఎమ్మెల్యే మాధవరం కృషా?రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అయింది మూడు కమిషనర్ల చేసి కూకట్ పల్లి నియోజకవర్గన్నీ ముక్కలు చేశారు అని విమర్శించారు.స్టడీ టూర్ పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం పది కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారు అని నగరంలో ప్రజలు రోడ్లు లేక డ్రైనేజీ లేక దోమలతో బాధపడుతున్నారు అని కూకట్ పల్లి నియోజకవర్గానికి నిధులు ఇవ్వకుండా అభివృద్ధికి ఆపేశారు అని కాంగ్రెస్ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు.కూకట్ పల్లి నియోజకవర్గంలో రెండు వేల కోట్ల రూపాయల భూములను అమ్మింది కాంగ్రెస్ ప్రభుత్వం అని రెండు కోట్ల రూపాయల అభివృధి పనులను బడ్జెట్ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు అని తెలిపారు.కూకట్ పల్లిలో రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక శంకుస్థాపన చేయలేదు అని అన్నారు.ఎన్ని కుట్రలు పెట్టినా ఎన్ని ప్రలోభాలు పెట్టిన రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమే అని ఫతే నగర్ బ్రిడ్జి,బాలానగర్ అండర్ పాసుకి టెండర్లు జరిగినా పనులు చేయట్లేదు రేవంత్ సర్కార్ పై మండిపడ్డారు.స్టడీ టూర్ విహారయాత్రను కూకట్ పల్లి నియోజకవర్గ కార్పొరేటర్లు వ్యతిరేకిస్తున్నారు అని తెలిపారు.కాంగ్రెస్,బీజేపీ పార్టీకి సంబంధించిన నాయకులు బ్యానర్లు వేస్తే చట్టం ఉండదు బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన నాయకులు బ్యానర్లు పెట్టితే చించేస్తారు.రేవంత్ రెడ్డి రాక్షస పాలన జీవితంలో చూడలేదు.ప్రజలకు సంక్షేమ పథకాలను అందజేసింది కేసీఆర్ ప్రభుత్వమే అని గుర్తు చేశారు.కళ్యాణ లక్ష్మీ ,రెండు వేల రూపాయల పెన్షన్లు,డబుల్ బెడ్ రూము ఇల్లు బిఆర్ఎస్ ప్రభుత్వమే ఇచ్చింది అని తెలిపారు.ఇప్పటికీ వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేయలేదు బిఆర్ఎస్ నాయకులను కార్యకర్తలను ఇబ్బంది పెట్టడం తప్ప అని అన్నారు.నల్ల చెరువు , సున్నం చెరువు అభివృధి పనులు చేసిన హైడ్రా నాలా నిర్మాణాలు, రిటైనింగ్ వాల్ వేయకుండా పనులు చేశారు.20 సెంటీమీటర్ల వర్షంపడుతే మళ్ళీ ఇండ్లు మునిగిపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. నగరంలో చెత్తలేకుండా ప్రణాళికలు చేసింది కేటీఆర్ అని ప్రతి కాలానికి ఆటోలతో చెత్త తీసేవిధంగా ఏర్పాటు చేశాం అని తెలిపారు.స్వచ హైదరాబాద్ చేసింది కేసీఆర్ ప్రభుత్వమే గుర్తు చేశారు.మున్సిపల్ శాఖ కూడా ముఖ్యమంత్రి పరిధిలోనే ఉందని అందుకే గత రెండేళ్లుగా అవకాశం దొరికిన ప్రతి సారి నియోజకవర్గం సమస్యల్ని పరిష్కరించేందుకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం నియోజకవర్గంలో పాదయాత్ర నిర్వహిస్తామని నేరుగా ప్రజల వద్దకు వెళ్లి గడిచిన పదేళ్లలో జరిగిన అభివృద్ధిని వివరించి పరిష్కారానికి నోచుకోని సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ప్రజల్లోనే ఎండగడతామని ఎమ్మెల్యే మాధవరం కృషా?రావు స్పష్టం చేశారు. కూకట్ పల్లి నియోజక వర్గం కార్పొరేటర్లు మాట్లాడుతూ ఒక నెల కాలంలో జిహెచ్ఎంసి కాలపరిమితి ముగియనున్నదని.స్టడి టూర్ పేరుతో మేయర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో విహారయాత్ర కు ప్రజా ధనం వృథా చేయడమే అని వారు తెలిపారు.పదవీకాలం అయిపోయాక స్టడీ టూర్ దేనికి ఉపయోగం అంటూ మండిపడ్డారు.జిహెచ్ఎంసి కార్పొరేటర్లకు రెండు కోట్ల రూపాయలు ఇస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి సర్కార్ ఇప్పటి వరకు రెండు రూపాయలు బడ్జెట్ ఇవ్వకుండా స్టడీ టూర్ వెళ్ళటం హాస్యాస్పదం అని తెలిపారు.ప్రజాధనం దుర్వినియోగం చేయటం ఇష్టం లేదు కాబట్టి కూకట్ పల్లి బిఆర్ఎస్ కార్పొరేటర్లం స్టడీ టూర్ వెళ్లట్లేదు అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి ,పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ ,సబియా గౌసిద్దీన్ ,పగుడాల శిరీష బాబురావు ,మహేశ్వరి శ్రీహరి, మందడి శ్రీనివాసరావు ,మాజీ కార్పొరేటర్లు తూము శ్రవణ్ కుమార్, పగడాల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# దళితులను వేధిస్తే సహించం

**- అనాజిపూర్ దళితుల పై దాడి చేసిన నిందితులను అరెస్టు చేయండి.**

**- పోలీసుల ను ఆదేశించిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య**



**గజ్వేల్ జనవరి 2 సందేశం టైమ్స్ :** దళితులను వేధిస్తె సహించమని,అనాజిపూర్ దళితుల పై మూకుమ్మడి గా దాడి చేసిన నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని పోలీసులను రెవెన్యూ అధికారులను రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య ఆదేశించారు. రాయపోల్ మండలం అనాజిపూర్ గ్రామానికి చెందిన దళిత యాదగిరి కుటుంబం పై దాడి చెసిన నిందితులను అరెస్టు వేయాలని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అధ్వర్యంలో శుక్రవారం నాడు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఇందుకు స్పందించి న చైర్మన్ బక్కివెంకటయ్య పోలీస్ అధిఅకారులకు,రెవెన్యూ అధికారులకు పొన్ చెసి నిందితుల అరెస్టు లో జాప్యం ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. తక్షణమే అరెస్టు చెసి కఠినంగా శిక్షించాలని ఆదేశించారు. బైండవర్ పేరుతో ఒడిపొయిన సర్పంచ్ అభ్యర్థి యాదగిరిని ఎందుకు వేధిస్తున్నారు రాయపోల్ తహసీల్దారు, ఎస్.ఐ లను ప్రశ్నించారు.కేసులు వుంటే కోర్టులో తెల్చుకుంటారని లక్ష రూపాయల కట్టుమని మీరు ఎట్లా వేధిస్తారని నిలదీశారు.దళితులను వెధిస్తే ఎస్సీ ఎస్టీ కమిషన్ చూస్తు ఊరుకొదని తహసీల్దారు ను హెచ్చరించారు.పద్దతి మార్చుకొకపోతే చర్యలు తప్పవన్నారు..ఈ కార్యక్రమం లో బాధితుడు యాదగిరి, డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి,ఎస్సీ,బిసి ,మైనారిటీ నాయకులు ,మాజి సర్పంచ్ జాఫర్,గజ్వేల్ రాంచంద్రం,సతీష్,చాకలి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మ్యాన్ హెూల్స్ ప్రిపేర్ చేయాలి

**మల్కాజ్గిరి జనవరి 2 సందేశం టైమ్స్ :** మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ నేరేడ్మెట్ లోని కేశవ్ నగర్ బస్తీలో పర్యటించారు. చిన్నచిన్న సందుల్లో భూగర్భ డ్రైనేజీ, రోడ్లు వేయాలని స్థానికులు వినతి పత్రం అందజేశారు. వాటర్ వర్క్ సిబ్బందిని పిలిచి పాడైన మ్యాన్ హెూల్స్ రిపేర్ చేయాలని అధికారులకు కార్పొరేటర్ శ్రవణ్ సూచించారు. వెంటనే డ్రైనేజీ ప్రతిపాదనల కోసం కొలతలు తీసుకోవాలని సూచించారు.



పత్రిక పేరు : సందేశం టైమ్స్ (Sandesham Times) రిజిస్ట్రేషన్ నం. : TGTEL/25/A0348 , టైటిల్ కోడ్ : Sandhesham Times.ప్రచురణ స్థలం :3- 82 వాయిల సింగారం, అనంతగిరి మండలం,సూర్యాపేట జిల్లా, తెలంగాణ – 508206, ప్రచురణకర్త (Publisher): మద్దినేని నాగేశ్వర రావు, సంపాదకులు (Editor) : కాసే అమృత,మొబైల్ : 9052045435, ఈ-మెయిల్ : sandeshamtimes@gmail.com, వెబ్‌సైట్ : www.sandeshamtimes.com,ముద్రణ (Printed at) : సండే ప్రింటింగ్ ప్రెస్ (Sunday Printing Press)3-4297, సరస్వతి కాంప్లెక్స్, SVN కాలనీ, గుంటూరు,ఆంధ్రప్రదేశ్ – 522006.